
విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్‌లు అందజేస్తున్న సర్పంచ్ రంగారెడ్డి

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్‌రూరల్, డిసెంబర్ 29 : మండలంలోని పీపల్‌పహాడ్,ఎనగంటి తండా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మందులు, స్కూల్‌బ్యాగ్, పాదరక్షలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చీరిక రంగారెడ్డి, డాక్టర్ జయంత్ కుమార్, దివీస్ పరిశ్రమ అధికారి వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

## నూతన ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం

చౌటుప్పల్, డిసెంబర్ 29 : చౌటుప్పల్ సత్యదేవా సహిత అయ్యప్పస్వామి ఆలయం కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడిగా కామిశెట్టి భాస్కర్, వ్యవస్థాపక అధ్యక్షుడిగా బొబ్బిళ్ల మురళి, ప్రధానకార్యదర్శిగా చింతల సాయిలు, ఉపాధ్యక్షులుగా తూర్పాటి శంకర్, తాడూరి పరమేశ్, కోశాధికారిగా అంతటి రాము గౌడ్‌లు ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని కొత్త పాలక వర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, వార్డు కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్, ఆలె నాగరాజు, పోలోజు శ్రీధర్‌బాబు, కాసర్ల మంజుల, కామిశెట్టి శైలజా, శిరీష, బొడిగె అరుణ, విజయ పాల్గొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వేములపల్లి, డిసెంబర్ 29: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. మిర్యాలగూడ మండలం తడకమళ్లకు చెందిన తంగెళ్ల జానకిరెడ్డి, చెనగాని శ్రీనివాస్, జిల్లా రవి శుక్రవారం ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా రావులపెంట మూసీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గ్రామ శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ యజమానులతోపాటు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## నవీన్‌కుమార్‌పై ఆరోపణలు సరికాదు

మిర్యాలగూడటౌన్,డిసెంబర్29 : బీసీ ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్‌పై ఆరోపణలు సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. మిర్యాలగూడలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నిజాయితీపరుడైన బీసీ అధికారిని తప్పుడు ఫిర్యాదుతో కేసులో ఇరికించారని ఆయన ఆరోపించారు. ఒక ఐపీఎస్ అధికారికే ఇలా జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. ఒక ఐపీఎస్ అధికారికి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేసి విచారించడం సరికాదన్నారు. పోలీస్, ఇతరశాఖల్లో బీసీ అధికారులపై వేధింపులు జరుగుతున్నాయని విమర్శించారు. నవీన్‌కుమార్‌కు త్వరలో ప్రమోషన్ రావాల్సి ఉండని అందుకే కావాలని కేసులు ఇరికించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని కోరారు. త్వరలో జాతీయ బీసీ కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

## లోన్‌మాఫీకి ఆత్మహత్యాయత్నం.. కేసు

నేరేడుచర్ల, డిసెంబర్ 29 : లోన్ మాఫీ చేయాలని లేకపోతే ఆత్మహత్య చేసుకుంటానన్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నేరేడుచర్ల ఎస్ఐ పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీకి చెందిన ధనావత్ వాగ్యానాయక్ శుక్రవారం పెట్రోల్ బాటిల్‌తో నేరేడుచర్ల పట్టణంలోని నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌లోకి ప్రవేశించాడు. తనకు మిర్యాలగూడ బ్రాంచ్‌లో ఉన్న బిజినెస్ లోన్ మాఫీ చేయాలని లేకపోతే పెట్రోల్ పోసుకుని చనిపోతానని తెలిపాడు. దాంతో అలర్ట్ అయిన బ్యాంక్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. బ్యాంక్ ఉద్యోగి పేరం లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

నకిరేకల్/ కేతేపల్లి/ చిట్యాల , డిసెంబర్ 29 : పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని 5, 14, 15, 16 వార్డులు, కేతేపల్లి మండలం కొప్పోలు, చిట్యాల మున్సిపాలిటీలోని 5వ వార్డులో, పేరెపల్లిల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలనలో ఎమ్మెల్యే పాల్గొని దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజాపాలనలో ఎవరూ ఆందోళన చెందవద్దని, అందరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. జనవరి 6 వరకు మొదటి విడుతగా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. లబ్ధిదారుల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, స్పెషల్ ఆఫీసర్లు విద్యాసాగర్, గౌతమ్ రాజ్, పాండునాయక్, సీఐ రాజశేఖర్, ఎస్ఐలు గోపికృష్ణ, కౌన్సిలర్లు యాసారపు లక్ష్మీవెంకన్న, గడ్డం స్వామి, వంటెపాక సోమలక్ష్మి, గర్శకోటి సైదులు, వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు. కేతేపల్లిలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ చంతమళ్ల అశ్విని పాల్గొన్నారు.చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ లాజర్, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్ జడల పూలమ్మాచినమల్లయ్య, పేరెపల్లి సర్పంచు అంతటి వెంకటేశ్, కాటం వెంకటేశం, ఎద్దులపురి క్రిష్ణ పాల్గొన్నారు.

ప్రజాపాలన ద్వారా దరఖాస్తుల స్వీకరణ



రామన్నపేట: సిరిపురంలో ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : మండలంలోని రామచంద్రపురం, పందనపల్లి గ్రామాల్లో శుక్రవారం రెండో రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, సర్పంచులు, ఎంపీటీసీలు గద్దపాటి సీతమ్మ, మాద యాదగిరి, ప్రియాంక, నలమాద వీరమ్మ, పాలడుగు హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, కుంభం తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

### దరఖాస్తుల స్వీకరణ పారదర్శకంగా
### కొనగసాలి : ఆర్డీఓ దామోదర్‌రావు

చండూరు : పట్టణంలోని 3వ వార్డు లక్కినేనిగూడెంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆర్డీఓ దామోదర్‌రావు సందర్శించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులను స్థానికంగా విచారణ జరిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. ఆయన వెంట తాసీల్దార్ రవీందర్‌రెడ్డి, కమిషనర్ మణి కరణ్, పర్యావరణ ఇంజనీర్ అరవింద్‌రెడ్డి, ఉన్నారు.

మునుగోడు : మండలంలోని చీకటి మామిడి, కొంపల్లి, కచలాపురం గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ భాస్కర్‌గౌడ్, ఎంపీఓ సుమలత, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : మండలంలోని శేరుగూడెం ప్రత్యేక అధికారి, తాసీల్దార్ లావణ్య ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తులు తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చండూరు :లక్కినేనిగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ దామోదర్‌రావు


కట్టంగూర్ : పందనపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

# ప్రజా పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**● నల్లగొండ ఎంపీపీ సుమన్**


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మనిమద్దె సుమన్

నల్లగొండ రూరల్, డిసెంబర్ 29 : ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనపై గ్రామాల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ,ప్రజా ప్రతినిధులకు ఎంపీపీ మనిమద్దె సుమన్ కోరారు. నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలువురు సర్పంచులు,ఎంపీటీసీలు ఐదు గ్యారంటీల కోసం దరఖాస్తులు చేసుకునేందుకు వారి వచ్చిన సందేహాలను సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు లేకుండా చూడలన్నారు. వేసవి దృష్ట్యా త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య ఎంపీడీఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ జిల్లెపల్లి రమేశ్, ఎంపీఓ జూలకంటి మాధవరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ షఫీయొద్దీన్, ఏఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి , సందీప్‌రెడ్డి, సర్పంచులు బైరెడ్డి వెంకట్‌రెడ్డి, నర్సింహ, వెంకన్నయాదవ్ పాల్గొన్నారు.

## 2న మట్టపల్లి ఆలయ దుకాణాలకు వేలం

మఠంపల్లి, డిసెంబర్ 29 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 2వ తేదీ ఉదయం 10 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, ఈఓ సిరికొండ నవీన్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. తలనీలాల సేకరణ, కొబ్బరి కాయలు హక్కుకు వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

### 'పెట్టుబడి అందక రైతులు అప్పులపాలు'

కోదాడ రూరల్, డిసెంబర్ 29 : రైతు బంధు అందక రైతులు అప్పుల పాలవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు బంధు నగదు జమ చేయాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ సాయం అందక యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతులు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## గ్యారంటీగా ప్రభుత్వ పథకాలు పేదలకు అందించాలి : సీపీఐ

చండూర్, డిసెంబర్ 29 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఆరు పథకాలు ప్రతి పేదవాడికి గ్యారంటీగా అందించాలని సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీశ్ కుమార్ అధికారులకు సూచించారు. చండూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు రోజులపాటు జరిగే గ్రామ, వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమకు కావాల్సిన పథకాన్ని దరఖాస్తు రూపంలో అధికారులకు అందించాలని కోరారు. స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి పథకాలు అమలు చేయాలని కోరారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి


స్వాతి (ఫైల్)

త్రిపురారం, డిసెంబర్ 29: మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందింది. ఎస్ఐ వీర శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. బాబు సాయిపేట గ్రామానికి చెందిన కొండమీది సైదులు నాలుగో కుమార్తె స్వాతి(31)కి నిడమనూరు మండలం ఇండ్లకోటయ్యగూడెం గ్రామానికి చెందిన ఉదయగిరి నారాయణతో ఏడేండ్ల క్రితం వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య విభేదాల వల్ల నాలుగేండ్లుగా స్వాతి తల్లిదండ్రుల వద్ద ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. గురువారం రాత్రి స్వాతి భర్త ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం స్వాతి ఎంతసేపటికి నిద్రలేవకపోవడంతో చనిపోయినట్లు గుర్తించారు. స్వాతి తండ్రి సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు. హాలియా సీఐ గాంధీ, మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి చేరుకొని అక్కడ చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.